HR14-2-1-TE

# సృష్టిలోంచి ఒక్కొక్క మెట్టుగా ప్రోగ్రాం -1

**అనౌన్సర్:** ఈరోజు John Ankerberg show లో సైన్సును బట్టి తమ క్రైస్తవ విశ్వాసాన్ని వదిలిన ప్రజలకు మేము తగిన జవాబులు చెప్పబోతున్నాము. సైన్సు పరిశోధనలను బట్టి, సృష్టిని గురించి బైబిలు చెబుతున్న వివరాలు నేటి సైన్సులో పొంతన లేకుండా ఉన్నావని మీరు తలంచవచ్చు. ఐతే ఈ ధారావాహికలో, ఇటీవలి సైన్సు సాక్ష్యాలు మిమ్మల్ని క్రీస్తు విశ్వాసంలోకి నడిపిస్తాయని నిరూపిస్తాం. అంతేకాక, లేఖనాలకు, సైన్సుకు మధ్య అంగీకారం కుదరాలా అనే ప్రశ్నకు కూడా మేము ఈ కార్యక్రమంలో తగిన జవాబునివ్వబోతున్నాం.

**డాక్టర్ వాల్టర్ కైసర్:** కుదరాలి, ఎందుకంటే రెండిటి రచయిత ఒక్కడే. మీరొక ఇంజనీర్ నిర్మించిన భవనాన్ని చూసారనుకోండి, అదే వ్యక్తి నిర్మించిన మరో భవనాన్ని చూసి, మీరు, ఇది frank నిర్మించిన భవనమంటారు. ఎదుటి విశ్వాన్ని చూడండి. ఇది దేవుని నిర్మాణం. ఇది made in usa కాదు, దేవుడు నిర్మించినది. లేఖనాలను చూడండి, అవీ దేవుని వద్ద నుండి వచ్చాయి. ఇక్కడ, రచయిత ఒక్కడే, వివరణ చెప్పేవారు మారొచ్చు. అభిప్రాయబేధాలు రావచ్చు, సాక్ష్యం మాత్రం మారదు. సత్యం మారదు. సత్యం, అదే ప్రభువు వద్ద నుండి వస్తుంది.

**అనౌన్సర్:** ఈనాటి మన అతిధి Dr. Hugh Ross, ఖగోళశాస్త్రంలో Toronto University లో Ph.D ని పొంది, Doctorate తర్వాత Cal Tech లో రీసెర్చి చేసారు. ఇటీవలి గ్రంధం Navigating Genesis తో పాటు

అనేక గ్రంధాలు రచించారు. హెబ్రీ పండితుడ్ Dr. Walter Kaiser కూడా మాట్లాడబోతున్నాడు. పాత నిబంధనలోనూ, హీబ్రూ బాషలోను ఇతడు ప్రపంచప్రఖ్యాత పండితులలో ఒకనిగా పరిగణించబడుతున్నాడు ఈ John Ankerberg ప్రత్యేక కార్యక్రమంలో, ఇటీవలి సైన్సు సాక్ష్యాధారాలు, ఆదికాండం ఒకటీ, రెండు అధ్యాయాలకు ఏ విధంగా అనుగుణ్యంగా ఉన్నాయో వీరిక్కడ మాట్లాడుతుండగా తెలుసుకోండి.

*****

డా. జాన్ ఆంకర్ బర్గ్: : మా ప్రోగ్రాంకు ఆహ్వానిస్తున్నాం. ఈరోజొక చక్కని అంశాన్ని చర్చిస్తున్నాం. నేడు కనీసం మూడు అంశాలను చర్చిస్తాం. మొదటి అంశం, రాత్రివేళ ఆకాశ నక్షత్రాలను మీరు చూసినపుడు, ఎన్ని నక్షత్రాలున్నాయి? నేడు, ఆ సంగతి తెలుసుకోబోతున్నారు, రెండవది, దేవుడీ జగత్తును సృష్టించి శ్రుతిచేసాడని నిరూపించే బలమైన సాక్ష్యాన్ని గురించి మనం చర్చించబోతున్నాం. దీన్ని సైంటిస్టులు చీకటి శక్తి అంటున్నారు. దాన్ని గురించి నేను చర్చించబోతున్నాను. ఆ తర్వాత ఆదికాండం మొదటి అధ్యాయాన్ని చూద్దాం. ఆరు సృష్టిదినాల పొడవు, లేక ఆదికాండం మొదటి రెండు అధ్యాయాలలోని ఏడు దినాలు పొడవెంత? కనుక ఈరోజు చక్కని అంశాలున్నాయి. Hugh, మొదటి అంశంతో ప్రారంభిద్దాం, అనగా, ప్రస్తుతం, విశ్వంలో నేడు ఎన్ని నక్షత్రాలున్నాయో చెప్పండి.

డా. హాగ్ రాస్ మనకు కనిపించే విశ్వంలో దాదాపు 50 బిలియన్, ట్రిలియన్ నక్షత్రాలున్నాయి. Hubble ultra-deep field కి మనం కృతజ్ఞతలు తెలపాలి. రోదసీలో చాలా కొద్ది స్థలంలో ఉన్న నక్షత్రాలను, పాలపుంతలను దీని సహాయంతో మనం ఇప్పుడు చూడగలుగుతున్నాం.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : మంచిది, ప్రియులారా! ప్రశ్న ఏమిటంటే, ఇన్ని నక్షత్రాలు అవసరమా? లేక దేవుడు అతిగా సృష్టించాడా? ఈ వివరాలను తెలిపే వీడియోను చూపించబోతున్నాము. మీరు తప్పక చూడాలి.

**సృష్టివైపుకు ప్రయాణం.**

**అనౌన్సర్:** పాలపుంతకేంద్రానికి కొద్ది లక్షల కాంతి సంవత్సరాలకు వెలుపల, అనేక పురాతన నక్షత్రాలు నివసించే స్థానాన్ని చేరుకుంటాం. జీవానికి ముఖ్యమైన పరిస్థితులను ఏర్పాటు చేసేందుకు ఈ పురాతన నక్షత్రాలు తప్పక అవసరం. ఈ పురాతన నక్షత్రాలే మన గ్రహానికి, మన మనుగడకు కారకాలైన పితరులు అని చెప్పవచ్చు. నక్షత్రాల ఇంధనం తరిగిపోయి, అవి మరణిస్తే, ఆ బూడిద మనకు వస్తుంది. తర్వాతి తరాల నక్షత్రాలకు, గ్రహాల నిర్మాణానికి కావాల్సిన పదార్థాలున్న బూడిదే. మృతనక్షత్రాలలోంచి వచ్చిన తొమ్మిది బిలియన్ ఏళ్ళ బూడిదే లేకుంటే, మన భూమి ఉండి ఉండదు.

సూర్యునిలా లేక అంతకంటే చిన్నవిగా ఉన్న నక్షత్రాల వెలుపలి పొర తరిగిపోతుంది. వీటి న్యూక్లియర్ ఇంధనపు సరఫరా ముగిసిపోయినప్పుడు, కాలిన కట్టెలోని బొగ్గులా మధ్యభాగం మాత్రం పగిలిపోతుంది. ఆరేందుకు పది మిలియన్ సంవత్సరాల కాలం పట్టే ఈ వేడిబొగ్గులు, మన మనుగడలో ముఖ్యపాత్రను పోషిస్తున్నాయి. తెల్లమరగుజ్జు అనబడే ఈ ప్రత్యేక నక్షత్ర ఉపరితలంపైననే, జీవానికి కావాల్సిన పదార్థం fluorine ఉత్పత్తి అవుతుంది. Fluorine కొన్ని ప్రోటీన్లు రూపొందడం అసాధ్యమౌతుంది. జగత్తులో ప్రాణుల జీవం కొనసాగదు. అంతకంటే ఆశ్చర్యకరంగా ఈ జగత్తులో ఇంత అధికంగా ఇన్ని ట్రిలియన్ల పాలపుంతలున్నప్పటికీ, మన పాలపుంతలో మాత్రమే చాలినంత fluorine ని ఉత్పత్తి చేసే స్థలాలు ఇంకా మిగిలి ఉన్నాయి.

సూర్యునికంటే పెద్ద నక్షత్రంలోని ఇంధనం తగ్గితే, వెలుపలి గాలిచిప్పలు ఉన్నట్లుండి కూలుతాయి. ఇది అతివేగంగా మధ్య భాగాన్ని ఢీకొనగా చివరి పేలుడు సంభవించి, మన సొంత పాలపుంతలో సంభవించిన ఆ పేలుడు తీవ్రతను బట్టి, దాన్లోంచి వచ్చిన వెలుగు పగటివేళ కూడా కనిపిస్తుంది. చివరిసారిగా జరుగుతున్న ఈ పేలుడులోంచి జీవానికి కావాల్సిన పలు మూలకాలు వస్తాయి. కార్బన్, నైట్రోజన్, ఆక్సిజన్, భాస్వరం, పొటాషియం, సల్ఫర్, ఇనుము, రాగి, వెండి ఇంకా అనేకమైనవి. ఈ పేలుడు వీటన్నిటిని నక్షత్రమండలంలోకి వెదజల్లగా, వాయువు, ధూళి మేఘాలు వీటిని తమలో కలుపుకుంటాయి.

ఈ వివిధ రకాల నక్షత్రాలు, తమ జీవమరణాల వివిధస్థాయిలలో మనుగడ కోసం ముఖ్యపాత్రను పోషిస్తుంటాయి. గత 14 బిలియన్ ఏళ్ళు వృధాకాలేదు, నక్షత్రాల రూపకల్పనకు వెచ్చింపబడిన ఈకాలం, జీవుల మనుగడకు కావాల్సిన పదార్థాల్ని ఈ గ్రహంలో ఉంచేందుకు ఉపయోగపడింది.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : మంచిది, Hugh. ఇది నిజంగా అద్భుతమే, బైబిలులో, మొదటి వచనంలో మనము చూచిన దాన్ని తెలిపే నాలుగు మాటలు ఉన్నాయి. ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను. ఇటీవలి కాలం వరకు మనకీ సంగతులు తెలియవు. ఐతే, నక్షత్రాల రూపకల్పన, అవి ఇంధనాన్ని మండించడం మనకు చాలా అవసరమని చెప్పారు. దేవుడు మనల్ని సృష్టించి, ఈ లోకంలో మనలను ఉంచిన తరవాత, మన కోసం దేవుడు ముందుగానే సృష్టించినవన్నీ మనకు అవసరమే.

**డా. హ్యూగ్ రాస్** ఔను, ఇక్కడ పట్టికలో మనం 98 మూలపదార్థాలను చూస్తున్నాం. ఇక్కడ భూగ్రహంపైన జీవుల మనుగడకు మనకు ఇవ్వన్నీ అవసరమే. జగత్ సృష్టి తరువాత మొదటి నాలుగు నిముషాలలో మనకు లభించే మూలపదార్థాలను, విశ్వపుసంపూర్ణ పరిమాణం నిర్ణయిస్తుంది. Hydrogen, హీలియంల

ఖచ్చితమైన నిష్పత్తి, నక్షత్రాలు ఎలాంటి మూలపదార్థాలతో వస్తాయో నిర్ణయిస్తుంది. దీనికి వరుసగా మూడు తరాలు, వరుసగా మూడు తరాలు, నక్షత్రాలు రూపొందిన తర్వాత, జీవానికి మనకు కావాల్సిన మూలకాలన్నీ లభిస్తాయి. ఉదాహరణకు, supernova లోంచి మనకు లభించే uranium, thorium లు. భూమిపై సముద్రాలు, ఖండాలు రూపొందడానికి ఇవి రెండు మనకు తప్పక కావాలి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : అన్నీ కావాలా?

**డా. హోగ్ రాస్** అన్నీ కావాలా? మళ్ళీ చెప్తున్నా? మొదటి నాలుగు నిముషాల్లో మనకు లభించే మూలపదార్థాలన్ని ముద్ద నిర్ణయిస్తుంది. కాలక్రమంలో విశ్వం ఎంత వేగంగా పెరుగుతుందనే అంశాన్ని కూడా ఇది నిర్ణయిస్తుంది. మానవాళి మనుగడ సాగించే కొద్ది కాలంలో, నక్షత్రాలు ఒకదానికొకటి కొంచెం దూరదూరంగా ఉండాలనే అంశాన్ని కూడా ఇక్కడ చాలా ముఖ్యమైన అంశంగా పరిగణించాలి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : ఇది నిజంగా అద్భుతం. రెండవ అంశానికి వెళదాం, అనగా చీకటిశక్తికి. విశ్వం, శృతిచేయబడినదని సూచిస్తున్న గొప్ప సాక్ష్యం దీనిలో ఉన్నదని చెప్పారు. విశ్వంలో జీవుల మనుగడకు కావాల్సిన మరొక ముఖ్యాంశం కూడా ఇదే, దేవుడు మన కొరకు ఈ సూత్రాలను ఉంచాడని దీని ద్వారా తెల్సుకోగలం. మరి, మొదటిగా, ఏమిటది? సృష్టివైపుకు ప్రయాణమనే మీ డాక్యుమెంటరీ దృశ్యాలను చూపించబోతున్నాం. ప్రియులారా, దీనిని గమనించండి.

### "సృష్టివైపుకు ప్రయాణం" దృశ్యాలు.

**అనౌన్సర్:** మనం భూమి నుండి ఆరు లేక ఏడు బిలియన్ కాంతి సంవత్సరాల దూరం ప్రయాణిస్తే మనమొక అద్భుతమైన విషయాన్ని కనుగొనగలము. ఏప్రిల్ రెండువేల సంవత్సరం, అంటార్కిటికా శీతల

ఉపరితలంపైన, శీతల వాతావరణంలో బెలూస్ పైన ఉంచిన టెలిస్కోపులో నుండి పరిశీలించి కనుగొన్న ఈ జగత్తుయొక్క అనేక అద్భుతమైన పరీక్షా ఫలితాలను శాస్త్రజ్ఞులు మనకు వెల్లడించారు. Boomerang ప్రణాళిక అనబడుతున్న దక్షిణధృవంలోని అతిశీతల స్థిరవాతావరణం, సైంటిస్టులు జగత్తు యొక్క విస్తరణను ఖచ్చితంగా వెక్కించడానికి సహాయపడింది. సృష్టికార్యం తరువాత మొదటి ఎనిమిది బిలియన్ సంవత్సరాలు, జగత్తు విస్తరించడం, విస్ఫోటనంలో వచ్చిన ఇనుపముక్కల వలె, విస్తరణ వేగం తగ్గిపోతూ ఉన్నది. ఐతే, గత ఆరు బిలియన్ సంవత్సరాలుగా జగత్తు విస్తరణ వేగం పెరిగిపోతున్నదని Boomerang పరిశోధనల్లో తెలిసింది.

జగత్ చరిత్ర మొత్తంలో విశ్వపు విస్తరణను ఖచ్చితంగా నిర్ణయిస్తున్నది రెండు అంశాలని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు – ముద్దయొక్క సాంద్రత, రోదసి శక్తి సాంద్రత విశ్వపు మనుగడలోని మొదటి భాగంలో అధికంగా ఉన ముద్ద సాంద్రత, జగత్తు విస్తరణ వేగాన్ని తగ్గిస్తుంది. ఐతే ఇటీవలి జగత్ చరిత్రను నిర్దేశిస్తున్న రోదసి శక్తి సాంద్రత, జగత్ విస్తరణవేగాన్ని పెంచుతుంటుంది. ఈ సున్నితమైన సమతూకంలో, విశ్వం అద్భుతంగా శ్రుతిచేయబడడం తెలుస్తున్నది. ముద్దయొక్క సాంద్రత అతిస్వల్ప పరిమాణంలో ఏమాత్రం మారనా లేక రోదసి శక్తిసాంద్రత, అతిస్వల్పంగా ఏమాత్రం మారినా, జీవం, జగత్తులో ఎక్కడైనా ఏ సమయంలోనైనా అసాధ్యమైపోతుంది.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : Hugh, ఈ చీకటిశక్తి అనే సంగతిని నిజంగా నమ్మలేకున్నాను అధికమైన ఈ శక్తి, జ్ఞానమున్న సృష్టికర్తను చూపిస్తున్నదని మీరంటున్నారు. ఎంత జ్ఞానం? దీన్ని గురించి ఉదాహరణలతోటి కొంచెం వివరంగా చెప్పండి.

డా. హాగ్ రాస్   రోదసి శక్తి సాంద్రతను డాక్యుమెంటరీలో చూపించాము. నేడు దీన్ని "చీకటిశక్తి" అంటున్నాం. జగత్తులోని సమస్తంలో ఇది మూడవ వంతును ఆక్రమించింది. జగత్తు యొక్క రోదసి ఉపరితలంలో స్థిరపడిన శక్తి ఇది. ఉపరితలం, పెరిగిపోయే కొలది, జగత్తును మరింత త్వరగా విస్తరింపజేసే చీకటిశక్తి ప్రభావం, మరింత అధికంగా పెరిగిపోతుంటుంది. వేగాన్ని త్వరగా పెంచితే వాయువు మాత్రం లభిస్తుంది, నక్షత్రాలు పాలపుంతలు లభించవు. ఈ వేగాన్ని మరింతగా తగ్గిస్తే, నల్లరంధ్రాలు, newton నక్షత్రాలు మాత్రమే లభిస్తాయి. ఎలా జరిగిన జీవం అసాధ్యం. చీకటి శక్తి యొక్క విలువను, ఎంతో జాగ్రత్తగా శృతిచేసినప్పుడే జగత్తులో జీవం యొక్క మనుగడ కొనసాగుతుందని ఖగోళశాస్త్రజ్ఞులు లెక్కలు వేసి చెబుతున్నారు.

చక్కగా శృతిచేసిన రూపకల్పనను ఇప్పుడు, మనము సాధించిన చక్కని ఉదాహరణతోటి పోల్చి చెప్పగలము. నా ఉద్దేశ్యంలో, Cal Tech మరియు MIT శాస్త్రజ్ఞులు కనుగొనగా, ఆ తరువాత మన ప్రభుత్వం తయారుచేసిన Telescope అది. ఐతే, ఈ ఆకర్షణ అల telescope కంటే అత్యధికమైన జ్ఞానం, వివేకం, కనీసం దానికున్నంత శక్తి, ఈ చీకటిశక్తిలో ఉంటుందని తలుస్తూ మన శాస్త్రజ్ఞులు పరిశోధనలు సాగిస్తున్నారు. వేరుగా చెపితే, ఈ చీకటిశక్తిని రూపొందించిన వ్యక్తి ఆ cal tech లు, MIT శాస్త్రజ్ఞులకంటే కనీసం పది ట్రిలియన్, ట్రిలియన్, ట్రిలియన్, ట్రిలియన్, ట్రిలియన్, ట్రిలియన్, ట్రిలియన్ రెట్లు అధికమైన జ్ఞానం కలిగినవాడు కనీసం అన్నిరెట్లయినా మన ప్రభుత్వంకన్నా అధికధన వసతులు ఉన్నవాడు.

నా ఉద్దేశ్యం మీకు అర్ధమయ్యిందనుకుంటాను, వివేకం, విజ్ఞానం, సృజనాత్మకత, శక్తి వీటన్నిటినీ దేవుడు మాత్రమే రూపొందించగలడు, కనుక, రోదసీని, కాలాన్ని మించి జగత్తును సృష్టించిన ఈ దేవుడు, ఈ జగత్తు ఒక క్రమపద్ధతిలో నడిచేలా ఆజ్ఞాపించగలశక్తి కలిగి ఉంటాడు. మానవులమైన మనం చేయలేనంత భారీ పరిమాణంలో ఈ ఆజ్ఞలనిస్తాడు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : ఇక్కడ, అద్భుత వివేకం కలిగిన సృష్టికర్త ఆదికాండం ఒకటవ అధ్యాయంలో మోషేకు ఒక చిన్న సమాచారం తెలిపాడు. దానిని గురించి చెప్పాడు, భూమ్యాకాశములను సృష్టించిన తరువాత, ఆరు రోజుల సృష్టి తరువాత ఆయన విశ్రమించాడు. ఇక్కడ ఒక ప్రశ్న; మొదటిరోజు, రెండవరోజు, మూడవరోజున చేసాడనడంలో ఉద్దేశమేమిటి? ఆ దినాలకు 24 గంటలని కొందరూ, లేదు అంతకంటే ఎక్కువ కాలమని కొందరు, కొంత కాలం క్రితం జరిగిన చర్చలలో మీరు కూడా పాల్గొన్నారు. దాని నిర్వహణలో పాల్గొనేందుకు ప్రఖ్యాత హీబ్రూ పండితుడు, డాక్టర్ Walter Kaiser ను కూడా ఆహ్వానించాను. ఈ ప్రశ్న వచ్చినప్పుడు, బైబిలు విషయంలో "yok", కాలం అనే ఈ మాటకు అర్థం ఏమిటని అతడిని అడిగాను. ప్రజలారా! దీనిని ఆలకించండి.

## "సైన్సునూ, బైబిలునూ గురించిన మహాచర్చ"

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : Dr. Walter Kaiser, మొదటి ప్రశ్న మీకే, ఆదికాండం ఒకటి, రెండు అధ్యాయాల్లో "దినం" అనగా ఏమిటి? బైబిలు, దినానికి ఇరవైనాలుగు గంటలంటున్నదా? లేక అంతకంటే ఎక్కువ కాలమని బైబిలు బోధిస్తున్నదా? మీరు, NIV బైబిలును అనువాదించిన వారిలో ఒకరు. హీబ్రూ భాషను బోధిస్తున్నారు, గతంలో నేను లెక్కించినప్పుడు మీరు కనీసం ఏడు భాషలు మాట్లాడారు. మాకు సహాయపడండి, ఐతే మామూలు వ్యక్తులకు కూడా అర్థమయ్యేలా తేలిక మాటల్లో చెప్పండి. 'దినం' అనే మాటను గురించి బైబిలు అక్షరాలా ఏమని చెప్తున్నది.

**డాక్టర్ వాల్టర్ కైసర్:** చూడండి, John, మిమ్మల్ని కలవడంతోపాటు, ప్రజలతో మాట్లాడటం సంతోషం. మీ ప్రశ్నను లోతుగా చర్చించడం అనందంగా ఉన్నది. 'దినం' అనే ఈ మాటకు బైబుల్లో అర్థం ఏమిటని మీరు

అడగాలి. పదానికి ఒకే అర్థం – రచయిత వాడిన అర్థంమాత్రమే ఉంటుందని నేను వారిస్తుంటాను. ఐతే ఇక్కడ వాక్యభాగంలో అనగా ఆదికాండంలో రచయిత ఈ పదాన్ని మూడు లేక నాలుగు వేర్వేరు విధాలుగా వాడాడు. 'దినం' 'yom' అనే హీబ్రూ పదం, King James బైబిలులో ఐదొందలసార్లు కనపడుతుంది.

58 రకాలుగా ఈ పదం వాడబడుతున్నదని englishman's Hebrew Concordance చెపుతున్నది. అంటే, ఇష్టప్రకారం వాడుకోవడంకాదు. ముఖ్యంగా సందర్భాన్ని గమనించాలి. ఈ పదం ఏ సందర్భంఓ వాడబడిందో జాగ్రత్తగా చూసుకోవాలి. కనుక 5 వచనంలోని 'వెలుగు; పగలు', నాలుగవ దినాన దేవుడు ఇరవైనాలుగు గంటల దినాన్ని సృష్టించాడు. ఆదికాండం 2:4 లో దేవుడైన యెహోవా భూమిని ఆకాశమును చేసిన దినమందు  అనే వాక్యం, సృష్టిని గురించి మొత్తంగా చెబుతున్నది. "ఫలానా వ్యక్తి దేశాధ్యక్షునిగా ఉన్నప్పుడు", లేక అబ్రహాం లింకన్ పాలన కాలంలో" అని చెప్పడం వంటిదే ఇది. కనుక పూర్వోత్తర సంబంధాన్ని గమనించుకోవాలి.

డా. జాన్ ఆంకర్ బర్గ్:   :  సరే, దేవుడు, దినమనగా దీర్ఘకాలమని మనకు ఎందుకు చెపుతున్నాడు, ఎందుకు సంబోధిస్తున్నాడు? ఇక్కడ మూడు సంగతులున్నాయి.

డాక్టర్ వాల్టర్ కైసర్:  ఔను, వీటిల్లో ప్రతీదానినీ మనం జాగ్రత్తగా పరిశీలించాలి. ఆదిమ సంఘస్థాపకులు, మధ్య ప్రాచ్య యుగపు నాయకులు దినమనగా సుదీర్ఘకాలమని తలంచే ఈ అంశంలో చాలా జాగ్రత్తగా ఉండేవారు. ఐతే కారణాలు మాత్రం వేరు. ఇక్కడ AUGstine అనే వ్యక్తి, లేక AUGUStine ఇలా చెప్పాడు – ఒకటి, రెండు, మూడు దినాల తర్వాతనే ఇరవైనాలుగు గంటల దినం వచ్చిందన్నాడు. ఆకాలంలో మనుషులు లేరనే సంగతిని జాగ్రత్తగా గమనించుకోవాలి. కనుక ఇది మానవుని యొక్క దృక్పథంకాదు, ఇది దేవుని

దృక్పథం. ఇప్పుడు వ్యోమగాములు భూమండలం చుట్టూ తిరుగుతూ ఉన్నారు. అలా తిరుగుతూ అనేక సూర్యోదయాల్నీ, సూర్యాసమయాల్నీ చూస్తూ ఉంటారు. సాయంత్రం, ఉదయం, సాయంత్రం, ఉదయం, సాయంత్రం, ఉదయం, సాయంత్రం, ఉదయం. ఐతే దేవుడు మన సౌరమండలానికంటే దూరంగా ఉన్నాడనుకుంటున్నాను. కనుక, ఆ సంగతిని కూడా మనం గమనించుకోవాలి.

ఐతే, ఈ అంశాన్ని బలంగా నొక్కి చెప్పాలని బైబిలు గ్రంథం ప్రయత్నించడం లేదనుకుంటున్నాను. దేవుడే ఈ సమస్త జగత్తును సృష్టించాడని బైబిలు గ్రంథం నొక్కి వక్కాణిస్తున్నది. ఆదియందు boom దేవుడు! ఆయనే సమస్తాన్ని సృష్టించాడు. కనుక నేటి ఆధునిక ప్రజలు వాదిస్తున్న విషయమేమిటనగా – ఖచ్చితమైన ప్రారంభం ఉన్నదా? లేక మరొకదానితో సంబంధమా? బైబిలు ఇది ఖచ్చితమైన ప్రారంభమన్నది. దేవుడు తప్ప మరొకటి లేదు, ఆయనే సృష్టించాడు. ఈ సంగతినే నేను చెపుతాను.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : Hugh, ఇది ఖచ్చితమైన చర్చాంశం, ఈ ధారావాహికలో కూడా ప్రజలకు ఈ సంగతులను తెలుపుతాం. Dr. Kaiser ఎంతో చక్కగా భోదిస్తాడు. చూడండి, అతడిక్కడ చెప్పిన చివరి అంశం, ఈ వాక్యంలోనుండి మనం మొదట గ్రహించాల్సిన అంశం, ఈ జగత్తుకు ఒక ప్రారంభమన్నదనే అంశం. ఇది మొదట్నుంచీ ఉన్న శాస్త్రీయ అభిప్రాయంకాదు. ఈ అభిప్రాయం ఇటీవలనే మనసులలోకి వచ్చింది. దీన్ని వివరించండి. ప్రారంభం ఎక్కడో ఉన్నదని, సైన్సు, బైబిలు అంగీకరిస్తున్నాయి.

**డా. హౌగ్ రాస్** నిజమే, ప్రకృతి శాస్త్రంలోని రోదసికాల సిద్ధాంతాలు విశ్వానికి ప్రారంభమున్నదని చెపుతున్నాయి. రోదసి కాలపు ప్రారంభం కూడా దీనిలో ఉన్నది. అనగా, దేవుడీ జగత్తును సృష్టించకముందే,

ఆయన జగత్తుకాలానికి మించిన స్వతంత్రుడు. కనుక, కాలాన్ని గురించిన ఆయన దృక్పథంతో పోలిస్తే ఆయన దృక్పథం ఖచ్చితంగా వేరువిధంగా ఉంటుంది.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : ఊ.. వ్యోమగామిని గురించిన ఉదాహరణ బాగుంది. పైన రోదసిలో ఇప్పుడు పరిభ్రమిస్తున్న వ్యోమగాముల నివేదిక ప్రకారం, వారు ఐదు లేక ఆరు రోజుల కాలాన్ని ఎనిమిది గంటలలా చూస్తున్నారు. అంతవేగంగా తిరుగుతున్నారు. కనుక వారికి ఒక రోజనగా, మన భూమి చుట్టూ చాలా వేగంగా తిరుగుతున్నారన్నమాట. మరింత దూరంగా ఉన్న దేవుని దృక్పథం ఏమిటి? ఆయన ఎన్ని గంటలన్నాడు? దీనిలోంచి ఒక ప్రశ్న వస్తున్నది. ఈ యోమ్ ల గురించి మీరేమని తలుస్తున్నారు? ఖగోళశాస్త్రంలోని సంగతులతో ఇవి ఎలా కలుస్తున్నాయి? సైన్సూ, బైబిలూ ఈ అంశాలలో కలుస్తున్నాయా?

**డా. హ్యూగ్ రాస్** చూడండి, నేను హీబ్రూ పండితుణ్ణి కాను, ఐతే, ఆదికాండాన్ని మొదటి చదివినపుడు, 'దినం' అనే పదాన్ని మూడు రకాలుగా వాడారని WALT లాగే నాకూ అనిపించింది. దీర్ఘకాలానికి హీబ్రూ భాషలో 'YOM' అనే పదం ఒక్కటే ఉన్నదని ఆ తరువాతనే కనుగొన్నాను. ఆదికాండం మొదటి అధ్యాయం చదివి, మొదటి ఆరురోజులు, సాయంత్రం, ఉదయం ఉన్నాయని, ఏడవరోజున అలా లేదని, ఈ వచనాలను బట్టి గ్రహించాను. బైబిలులో మూడు స్థలాలలో 95 వ కీర్తన, యోహాను 5, హెబ్రూ నాలుగు, మనమింకా ఏడవ దినంలోనే ఉన్నామని చెప్తున్నాయి. ఏడవదినమింకా ఉంది. నాకు నమ్మకం కలిగించినన మరో అంశం ఆదికాండం మొదటి అధ్యాయంలో, స్త్రీ పురుషులిద్దరూ ఆరవదినాన సృష్టించబడటం. ఐతే ఆదికాండం రెండులో, దేవుడు ఆదాము హవ్వలను సృష్టించినదానికి మధ్యలో ఎక్కువకాలం గడిచినట్లున్నది. కనుక, ఆరవ, ఏడవదినాలు ఎక్కువ గంటలున్న దినాలైతే, ఆదికాండం ఒకటిలోని వ్యాకరణం అన్ని రోజులు సుదీర్ఘమైనవే అని చెపుతున్నది.

**డా. జాన్ ఆంకర్ బర్గ్: : Hugh, మీరు క్రైస్తవునిగా మారకముందు, దొరికిన అన్ని పవిత్రగ్రంథాలను చదివారు. వాటిలోని సంగతులను బైబిలుతో పోల్చిచూసినప్పుడు, ఇలాంటి సమాచారాన్నిచ్చేది బైబిలు ఒక్కటేనని గుర్తించారు. దీనిని వివరించండి.**

**డా. హాగ్ రాస్ కాలంతో ఎలాంటి సంబంధంలేకుండా దేవుడీ జగత్తును నిత్యం నిలిచే కాలంలోపల కాక, కాలానికి వెలుపల సృష్టించాడని చెప్పే గ్రంథం బైబిలొక్కటే. సైన్సు, సిద్ధాంతాలను, ఆదికాండం ఒకటిలోని అంశాలతో అనుగుణ్యం చేసింది కూడా బైబిలు ఒక్కటే. సరియైన కాలపరిమితి – రూపాలకు వివరణను కూడా ఇది ఇస్తున్నది, మానవాళికి ముందు రకరకాల కొత్త జీవులు ఈ జగత్తులోకి రావడం, అ తర్వాత ఏమీ రాకపోవడం. ఆరుదినాలు దేవుడు సృష్టించాడు, ఏడవ దినాన సృష్టించడాన్ని అయన ఆపుకున్నడు. ఇతర గ్రంధాలతో పోలిస్తే, ప్రకృతి గ్రంథం చెప్తున్న సంగతులతో సరిగ్గా కలుస్తున్నది ఈ గ్రంధమొక్కటే. దేవుడు రెండు మార్గాలలో తనను వెల్లడించుకున్నాడని బైబిలు చెప్తున్నది. ప్రకృతి గ్రంధంతో, లేఖనాలతో, బైబిలు గ్రంథం ఈ పొంతనను కలిగి ఉన్నది.**

**డా. జాన్ ఆంకర్ బర్గ్: : ప్రియులారా, ఈనాటి సమాచారం మీకు నచ్చితే వచ్చేవారం ప్రోగ్రాం తప్పకచూడండి, ఆదికాండం, ఒకటీ, రెండు అధ్యాయాల్లోని సంగతులను గురించి వచ్చేవారం మరింతలోతుగా చర్చిద్దాం. మాతో తప్పక కల్సుకోండి.**

*****

**మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని చూసేందుకు ఉచిత John Ankerberg Show App చెసుకొండి**

"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను

ద జాస్ ఆంకర్ బర్గ్ షో

పోస్ట్ బాక్స్ 8977

చట్టనూగా, TN 37414 అమెరికా.

మా వెబ్ సైట్: JAshow.org